https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 12 | ఆదివారం సెప్టెంబర్ 17-2023 | https://vijayamdaily.com






# కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల..

- కండువా కప్పి స్వాగతం పలికిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- 17న తుమ్మల అనుచరులు విజయభేరి సభ వేదిక పై కాంగ్రెస్ లో చేరిక
- తుమ్మల క్యాంప్‌లో సంబరాలు..

7లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రాష్ట్ర రాజదాని హైదరాబాద్ లో జరిగే సీడబ్ల్యూసీ సమావేశం కోసం రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హెూటల్ కు చేరుకున్న ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ముందుగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలిసిన తుమ్మల నాగేశ్వరరావు, ఆ తరువాత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు.

## బీఆర్ఎస్ పార్టీకి తుమ్మల గుడ్ బై

### పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ మంత్రి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. పాలేరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ టికెట్ను ఆశించిన తుమ్మల నాగేశ్వర రావు కు అపార్టీ అధినేత సీఎం కేసీఆర్ టికెట్ నిరాకరించడంతో అసంతృప్తిగా ఉన్న తుమ్మల నాగేశ్వరావు, గత కొద్దిరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా అనుచరులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున భారీగా జిల్లా సరిహద్దు నాయకున్ గూడెం గ్రామం వద్ద భారీగా స్వాగతం పలికిన సంగతి పాఠకులందరికీ తెలిసిందే. అభిమానులు కార్యకర్తలుతో కలిసి ఆయన బల నిరూపణ చేశారు. ఖమ్మం అంటే తుమ్మల, తుమ్మల అంటే ఖమ్మం అనే విధంగా ఉన్న అంతటి నాయకుడికి టిఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవటాన్ని తీవ్రంగా పరిగణించిన తుమ్మల నాగేశ్వరావు తన ఆధిపత్యాన్ని చూపించుకునే ప్రయత్నం చేశారు.



2లో..

## త్వరలో లకారం వద్ద మరో అద్భుతం ఆవిష్కృతం: మంత్రి

- రూ.10 కోట్లతో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం.. వర్షం, మురుగు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు ప్రణాళిక
- కొనసాగుతున్న పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ

# కొందరి శిఖండి రాజకీయాలకు భయపడం

**రాజకీయాలు, వ్యక్తులు అవసరం లేదు.. అభివృద్ధి అవసరం**

**ఖమ్మం అభివృద్ధి పై నాకో ప్రణాళిక ఉంది**

**ఖమ్మం ప్రజలు విజ్ఞులు..ఆలోచించి ఓటేస్తారనే నమ్మకం నాకుఉంది**

**12వ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలో కానీ, ఖమ్మం జిల్లా అభివృద్ధిపై కొందరు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారు సమాజానికి చాలా ప్రమాదమని, వారిని ఎట్టిపరిస్థితుల్లో దరి చేరనీయవద్దని, తద్వార ప్రమాదం పొంచి ఉంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. ఖమ్మం నగరం 12వ డివిజన్ నేతాజీ నగర్ నందు చెరుకుమళ్ళ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. ప్లీజ్ ఒక్క సారి ఛాన్స్ ఇవ్వండి అన్నందుకే కర్ణాటక రాష్ట్ర వెనక్కి పోయిందని, కొందరు శిఖండి రాజకీయాలు చేస్తూ ఇక్కడ అభివృద్ధిని అడుకుని, నగరాన్ని మళ్ళీ వెనక్కి నెట్టలని స్వార్థ ప్రయోజనాల కోసం తిరుగుతున్నారని అన్నారు. అలాంటి వాళ్లకు మనం దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మనకి రాజకీయాలు, వ్యక్తులు అవసరం లేదు.. అభివృద్ధి అవసరమని స్పష్టం చేశారు. ఖమ్మం నగరం అందరికీ చెందింది. ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేశానని అన్నారు. సాధారణంగా ప్రతి నగరంలో కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు ఎక్కువ ఉంటాయి.. కొన్ని చోట్ల తక్కువ ఉంటాయి.. కానీ ఖమ్మం నగరంలో అన్ని ప్రాంతాలు ఒకే మాదిరిగా ధరలు పెరిగాయని తెలిపారు. ఇప్పుడు నగరంలో గజం రూ.15వేలకు తక్కువ ఎక్కడా లేదు. విభజన లేకుండా ఖమ్మం నగరం నాలుగు దిక్కులా మనం చేసిన అభివృద్దే కారణమన్నారు. త్రీ టౌన్‌లో ఒకప్పుడు స్థలం కొనాలన్నా.. ఇల్లు కట్టలన్నా ఆలోచించే పరిస్థితులు.. కానీ నేడు గాంధీ చౌక్ లాంటి ప్రాంతాల్లో భారీ సంఖ్యలో అపార్ట్మెంట్ లు, విల్లాలు కట్టుకుంటున్నారు.. కారణం ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు, రవాణా సౌకర్యం మెరుగుపరచడమే కారణమని స్పష్టం చేశారు.



రూ.690 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా త్వరలో నిర్మించనున్న ఆర్సీసీ రక్షణ గోడలు నిర్మించి మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా శాస్వత పరిష్కారం చూపిస్తున్నామని అన్నారు. రూ.180 కోట్లతో హైద్రాబాద్ దుర్గంచెరువు మాదిరి నిర్మించనున్న కేబుల్ బ్రిడ్జితో త్రీ టౌన్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. మున్నేరులో ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం బోటింగ్, వాకింగ్ ట్రాక్, మినీ ఇలా పలు కార్యక్రమాలు చేసుకుందామని తద్వారా నగర ప్రజలంతా ఇక్కడికే వచ్చి సేదతీరే విధంగా ఎర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ.30 కోట్లతో మున్నేరు పై మూడు చెక్ డ్యాం లు నిర్మించనున్నాం. తద్వారా ఖమ్మం నగరం మొత్తం గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అవుతుంది. ఏడాది మొత్తం మున్నేరులో నీటి నిల్వ ఉండడం తో పాటు, మన అవసరాల కోసం బోర్లు, బావుల్లో నీటి లభ్యత ఉంటుందని పేర్కొన్నారు. ఖమ్మం నగర నడిబొడ్డున ఎన్ఎస్పీ క్యాంప్ లో రూ.40 కోట్లతో ఆర్టీసి ఏసి కన్వెన్షన్ హాల్ నిర్మించడంతో ఆ ప్రాంతం మొత్తం వ్యాపార పరంగా రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని హామినిచ్చారు. ఖమ్మంలో గతంలో ఆహ్లాదం కోసం ఒకప్పుడు సినిమా తప్ప మరొక ప్రత్యామ్నాయం ఉండేదా..? కానీ నేడు లకారం ట్యాంక్ బండ్ లో తీగల వంతెన, బోటింగ్, అడ్వెంచర్ సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ లు, జిమ్ లు, గొళ్ళపాడు ఛానల్ పై 10 పార్కులు, అర్బన్ ఫారెస్ట్ పార్క్ లు, ఇలా అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఖమ్మం అభివృద్ధి పై నాకో ప్రణాళిక ఉంది.. హైద్రాబాద్ లో ఉండే సదుపాయాలు తీసుకురావాలనే తపన ఉంది. కాబట్టే ఇన్ని కోట్ల నిధులు తీసుకువచ్చానని, ఆ ఘనత నాకే దక్కుతుందన్నారు. ఒకప్పుడు ఖమ్మంకు ఒక ప్రణాళిక ఉందా.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన అనేక వ్యవస్థలు తీసుకురాగలిగినం. ఖమ్మంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల తీసుకువచ్చి ప్రారంభించామన్నారు. మద్దులపల్లి వద్ద జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల తీసుకొస్తున్నాం. నర్సింగ్ కళాశాల నిర్మించేందుకు మొన్ననే హరీష్ రావు చేత శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. విజ్ఞులైన మీరంతా ఆలోచనతో కనిపిస్తున్న అభివృద్ధికే ఓటు వేయాల్సి అవసరం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వంను బలపరచి తోడుగా నిలవాలని కోరుకుంటున్నానని కోరారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, వల్లభనేని రామారావు, చేరుకుమల్ల శ్రీనివాస్, దుద్దుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, వీరయ్య బాబు, మోత్కూరి సత్యనారాయణ, గుర్రం భద్రం, దిరిశాల వెంకటేశ్వర్లు, వనమా లక్ష్మణ రావు ఉన్నారు.

# త్వరలో లకారం వద్ద మరో అద్భుతం ఆవిష్కృతం: మంత్రి

## రూ.10 కోట్లతో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం.. వర్షం, మురుగు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు ప్రణాళిక

### కొనసాగుతున్న పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ.

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరాభివృద్దిలో భాగంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం.. అన్ని హంగులతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే మా అభిమతమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నగరంలోని లకారం ట్యాండ్ బండ్ వద్ద ఉన్న మురుగు కాల్వను శనివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి రూ.10 కోట్లతో అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు చేపట్టిన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు లకారం ల మధ్య దీర్ఘకాలికంగా ఉన్న మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టడం ద్వారా అనేక రోగాల బారి నుండి ఇక్కడ ప్రజలను కాపాడగలం అని అన్నారు. అంతేకాక ఖమ్మానికే అందం తెచ్చిన లకారం ట్యాంక్ బండ్ వద్ద త్వరలోనే మరో అద్భుతాన్ని ఆవిష్కరించబోతున్నాం' అని అన్నారు. ఖమ్మం వైరా రోడ్డులోని నాగార్జున ఫంక్షన్ హాల్ నుంచి చెరువు బజార్ మజీద్ వరకు రూ.10 కోట్లతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు పకా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టామన్నారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు నీరు ప్రకాష్ నగర్ వద్ద సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కి వెళ్లి, అకడ శుద్ధి చేయబడుతుందన్నారు. మరో పైప్ లైన్ ద్వారా వెళ్లిన వర్షపు నీరు నేరుగా మున్నేరులో కలుస్తాయన్నారు. ఈ ప్రక్రియతో పొల్యూషన్ రహితంగా ఎకడా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉంటుందన్నారు. అండర్‌గ్రౌండ్‌లో పైప్‌లైన్ పై భాగంలో ప్రజలకు ఆహ్లాదం పంచే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల అనంతరం పై భాగంలో సుందరీకరిస్తామన్నారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.



# చిన్నారిని ఆశీర్వాదించిన మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో నల్లబొలు వెంకట రెడ్డి మనుమరాలు నల్లబోలు యెక్షిత రెడ్డి అన్న ప్రశ్న కార్యక్రమంలో పాల్గొన్న వైరా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్ లాల్ చిన్నారి యెక్షిత రెడ్డిని ఆశీర్వదించారు ఆశీర్వదించిన వారిలో నల్లబోలు వెంకటరెడ్డి, కొత్త వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్ ,మేదరమెట్ల రాము, కిలారి శ్రీనువాసరావు,కీలరీ కిరణ్ కుమార్,సాదం రామారావు ,ఆదూరి ప్రేమ్ కుమార్ ,మూల దుర్గాప్రసాద్, కారుకొండ బోస్, వల్లేపు రాము, బత్తుల వెంకటేష్, బత్తుల లింగారావు,నారపోగు కిరణ్,విలసాగరం నరేష్,నారపోగు కోటేష్,గొరింట్ల చందు, మడుపల్లి నాగేశ్వరావు ,ఉపేందర్ ,నారాయణ తదితరులు ఉన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# విజయభేరి సభను జయప్రదం చేయండి

**నిరుపేదలు, దళితగిరిజనులు సభకు భారీగా తరలిరావాలి**

**ముఖ్యకార్యకర్తల సమావేశంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు**

**(ముదిగొండ/కూసుమంచి-విజయంన్యూస్)**

హైదరాబాద్‌లో రేపు జరగనున్న కాంగ్రెస్ జయభేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ముదిగొండ మండలం వెంకటాపురం లోని రాయల పంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజదానిలో కాంగ్రెస్ పార్టీ అత్యంత ముఖ్యమైన, ప్రజ ప్రయోజనార్థం ఉపయోగపడే పథకాల అమలు నిర్ణయం తీసుకునే సీడబ్ల్యూసీ సమావేశం హైదరాబాద్ లో జరుగుతుందని, ఈ సమావేశం తెలంగాణలో జరగడం చాలా సంతోకరమన్నారు. దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పోరేట్ శక్తులకు దేశ



సంపదను అంటిబెట్టే అంశంపై సీడబ్ల్యూసీలో చర్చించనున్నారని తెలిపారు. భారతదేశ ప్రజలకు ఏ రకమైన అవసరాలు ఉన్నాయి, పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమాభివద్ధి పథకాలు అవసరం అనే విషయాలపై చర్చించనున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న దొరల పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఆ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కావాల్సిన చర్యలు తీసుకునేందుకు అత్యంత కీలక నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. అంతే కాకుండా ఐదు గ్యారంటీ స్కీమ్ లను సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మాణం చేసి, వాటిని ప్రకటిస్తారని తెలిపారు. అలాగే ఈనెల 17న హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ లో విజయభేరి పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నది.. ఈ సభకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ తో పాటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారని తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఐదు పథకాలు ప్రకటించనున్న కాంగ్రెస్ అగ్రనేతలు, వాటి అమలు తీరును వివరిస్తారని అన్నారు. అందుకే ప్రజాప్రయోజనంతో కూడిన అద్భుతమైన ఐదు గ్యారంటీ స్కీమ్ లను ప్రకటించబోతున్న తరుణంలో తెలంగాణ తల్లి వచ్చే విజయభేరి సభకు ఖమ్మం జిల్లా నుంచి పాలేరు నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలిరావాలని కోరారు. సభను విజయవంతం చేసేందుకు పాలేరు నియోజకవర్గం నుంచి వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసభ ద్వారానే కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుందన్నారు. సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

### పార్టీని రక్షించిన వారికి టిక్కెట్ ఇవ్వాలి: నేతలు

పదేళ్ల పాటు అధికారం లేకపోయినప్పటికి పార్టీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టకాలంలో ఉన్న సమయంలో గత పదేళ్ల నుంచి పార్టీని అంటిబెట్టుకుని నాయకత్వం చేస్తూ, బోలేడంతా ఖర్చులు పెట్టుకుని కష్టనష్టమైనా పార్టీని నడిపించిన వారికి పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు కోరారు. పార్టీలోకి నూతనంగా వస్తున్నవారికి కచ్చితంగా ఆహ్వానిస్తామని, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కూడా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అయితే పార్టీని కాపాడిన వారికి, కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉన్నవారికి పార్టీ అధిష్టానం అన్యాయం చేయదనే నమ్మకం ఉందన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పార్టీ టిక్కెట్ ఇస్తే కార్యకర్తల్లో అసహానం వస్తుందని, కష్టపడేవారికి పార్టీ గుర్తింపు ఇవ్వడం లేదనే అపనమ్మకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ అదిష్టానం ఆలోచించి పార్టీ కోసం కష్టపడుతున్న రాయల నాగేశ్వరరావుకు టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు, మధిర నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలివచ్చారు.

# వేప విత్తనాలతో సీడ్ గణపతి ప్రతిమల పంపిణికి శ్రీకారం

- **ఆధ్యాత్మికతకు ప్రకృతి, పర్యావరణ రక్షణను జోడించి పండుగను చేసుకుందాం**
- **పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో మట్టి వినాయక మండపం లకు ఉచిత పోలీస్ పెర్మిషన్, విద్యుత్ బిలు..**
- **రూ నాలుగు లక్షల చెక్కును విద్యుత్ ఎస్ఈకి అందజేసిన మంత్రి పువ్వాడ..**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సకల విఘ్నాలను తొలగిస్తూ, అన్ని ఆపదల నుంచి రక్షించమని మనం పూజించే గణపతిని విత్తన(అంకుర గణపతి) రూపంలో పూజలు చేయడం శుభ పరిణామం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో రూపొందించిన విత్తన గణపతి ప్రతిమలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రి పువ్వాడ స్వయంగా పాల్గొని పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ కాలుష్యం.. దీని నుంచి మనల్ని మనం రక్షించుకోవటంతో పాటు సమాజాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి వినాయకుడుని ప్రతిష్టించాలని, అందులో వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మికతకు ప్రకృతి, పర్యావరణ రక్షణను జోడించటమే ఈ విత్తన గణపతి ముఖ్య ఉద్దేశమని అన్నారు. వినాయక విగ్రహాలను వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చాలా ప్రమాదకరమని, అందులో వినియోగించే రంగులు మానవ దేహానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రజలను మట్టి వినాయకుడి వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే గడచిన ఐదేళ్ల నుండి నా సొంత ఖర్చులతో వినాయక చవితికి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లకు విత్తన గణపతిని (సీడ్ గణేష్) ప్రతిమలను పంపిణి చేయాలని నిర్ణయించామని, ఈ మేరకు లాంఛనంగా శనివారం విత్తన గణపతిని పంపిణి ప్రారంభించామని అన్నారు. పర్యావరణ హితంకై స్వచ్ఛమైన మట్టిలో వేప విత్తనాన్ని కలిపి గణపతిని తయారు చేసి పంపిణీ చేయటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రోజువారీ పూజలు అందుకునే ఈ గణేశునిలోని విత్తనం ఐదు నుంచి ఏడు రోజుల్లో మొలకెత్తుతుందని, మరో వారంలో పూర్తిస్థాయి మొక్కగా మారుతుందన్నారు. ఇంట్లోనే విగ్రహ నిమజ్జనం తర్వాత ఈ వేప మొక్కను అందరూ తమ ఆవరణల్లో నాటుకోవచ్చుని, పర్యావరణ మార్పులు, కాలుష్యంను పారదోలేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని పెంచటమే మార్గమని మంత్రి అన్నారు. మట్టి విగ్రహాలననే ప్రోత్సహించాలని, వచ్చే ఏడాది నుండి మాత్రం కచ్చితంగా మట్టి వినాయకుడినే ప్రతిష్టించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం సమూలంగా రూపుమాపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే నిమజ్జన చేసే కల్వొడ్డు బతుకమ్మ ఘాట్ వద్ద వచ్చే ఏడాది మున్నేరు రివర్ ఫ్రంట్ గా మారిపోతుందని, అక్కడ ప్రజల ఆహ్లాదం కోసం సుదరరీకరణ చేస్తున్నామని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.690 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రజల అవసరాల కోసం మున్నేరు పై మూడు చెక్ డ్యాం లు నిర్మించనున్నాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు విగ్రహాలు అక్కడ నిమజ్జనం చేస్తే త్రాగునీరు కలుషితం అవుతాయని అన్నారు. ఇప్పటి వరకు ఏ విఘ్నాలు లేకుండా మనం విజయవంతంగా అభివృద్ధి చేసుకుంటున్నాం.. ఒక పని పూర్తి కాకముందే మరొక అభివృద్ధి పనులకు నిధులు వస్తున్నాయి.. అదంత గణనాధుడు మన పై చల్లటి దీవెనలు, ఆశీర్వాదాలు




ఉండటం వల్లే అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో మట్టి వినాయక మండపం లకు ఉచిత పోలీస్ పెర్మిషన్, విద్యుత్ బిల్ పంపిణి.. స్తంబాద్రి ఉత్సవ సమితి అధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించే మండపం లకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచితంగా పోలీస్ పెర్మిషన్, విద్యుత్ ఛార్జీలు అందిస్తున్నమని అన్నారు. అందుకు గాను పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో రూ.4 లక్షల విలువైన చెక్కును విద్యుత్ ఎస్ఈ సురేందర్‌కి చెక్కును అందజేశారు. స్తంబాద్రి ఉత్సవ సమితి అధ్వర్యంలో ప్రతిష్టించే మట్టి విగ్రహాల మండపాలు విద్యుత్ , పోలీస్ పర్మిషన్‌లు తనే స్వయంగా చెల్లిస్తున్న తరుణంలో వాళ్ళను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, దండా జ్యోతి రెడ్డి, కురాకుల వలరాజ్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర్ రావు, బత్తుల మురళీ, స్తంబాద్రి ఉత్సవ సమితి నిర్వాహకులు గెట్యాల విద్యా సాగర్, కన్నం ప్రసన్న కృష్ణా, ములగుండ్ల శ్రీహరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సాయి, కొల్లు పద్మ, ఆకుల మూర్తి, షకీన, విద్యుత్ ఏడీఈ రమేష్ తదితరులు ఉన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ పై ప్రజల కోసం ఎర్పాటు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణి చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. మున్సిపల్ కమిషనర్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, ప్రశాంత లక్ష్మీ, టౌన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ఆకుల మూర్తి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

## స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ, నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ విష్ణు యస్. వారియర్ ప్రజలకు సూచించారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నగరంలోని టీఎస్జీవోస్ ఫంక్షనల్ లో స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో వినాయక నవరాత్రి ఏర్పాట్లు, బందోబస్తుపై పోలీసు కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ఆ నిబంధనలను మండపం నిర్వాహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటల పాటు విధిగా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అంతే కాకుండా భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



### అన్ని శాఖలతో పకడ్బందీ చర్యలు..

వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, నగరపాలక సంస్థ , అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

### నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు..

వినాయక నిమజ్జనోత్సవానికి జిల్లా పరిధిలో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ నెల 27న జరిగే గణేష్ నిమజ్జనం కోసం భారీ పోలీసు బందోబస్తుతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద విద్యుత్ లైట్లను, బారికేడ్లు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం, సంబాద్రి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కొన్ని సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన సీపీ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు హరికృష్ణ, భస్వారెడ్డి, గణేష్, సారంగపాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరి, ఆర్ %బి, ఫైర్ సర్వీస్, నీటి పారుదల శాఖ అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు విద్యాసాగర్,సెక్రటరీ వేల్పుల సుధాకర్,రామారావు, కన్వీనర్ ప్రసన్న , ఆర్గనైజింగ్ కార్యదర్శి అల్లిక అంజయ్య పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే విలీనం

**చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి**
**పాలకుల్లో పెరుగుతున్న అణచివేత ధోరణి**
**జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం**
**మీడియా సమావేశంలో సిపిఐ నేత కూనంనేని**




**(ఖమ్మం-విజయంన్యూస్):**

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. బిజెపి లాంటి మతతత్వ శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలను కమ్యూనిస్టు పార్టీ ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఇటీవల కాలంలో చరిత్రను వక్రీకరించడంలో ముందు భాగాన నిలిచిన బిజెపి తెలంగాణ చరిత్రను కూడా వక్రీకరిస్తుందని తెలంగాణ సాయుధ పోరాటం భూమి, భూక్తి, విముక్తి కోసం జరిగిందని కానీ బిజెపి హిందు, ముస్లిం పోరాటంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అమితాకు తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలతో ఏమి పని అని ఆయన ప్రశ్నించారు. కేవలం మత ఘర్షణలు సృష్టించేందుకే బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతున్నారని పటేల్ నిజాంతో యుద్ధం చేస్తే రాజ ప్రముఖ్ అని బిరుదు ఎందుకు ఇచ్చారని నర హంతకుడు ఖాసింరజ్విని సాధారంగా పాకిస్తాన్కు ఎందుకు పంపించారని సాంబశివరావు ప్రశ్నించారు. రాజభరణాలు ఇచ్చి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించిందని సాయుధ పోరాటం పోసేత్తే హక్కు కమ్యూనిస్టులకు మినహా మరెవరికి లేదన్నారు. తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆ తర్వాత బందగి తన రాతలతో చైతన్య పరిచి శిక్షకు గురైన సోయబుల్లాఖాన్ వీరంతా ముస్లింలు ఔనో కాదో తేల్చుకోవాలన్నారు. కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని మూడు వేల గ్రామాలు విముక్తి చెందాయన్నారు. బిజెపి విముక్తి కానీ, కేసిఆర్ సమైక్యత కానీ ఓట్ల కోసం తప్ప ప్రజల కోసం కాదన్నారు. 2001 వరకు త్రివర్ణ పతాకాన్ని గౌరవించని ఆర్ఎస్ఎస్ దాని ప్రధాన సంస్థ బిజిపి సమైక్యత గురించి, దేశం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి ఉత్సవాలు, నినాదాల వెనుక కుట్ర దాగి ఉందన్నారు. నిజాం ప్రభుత్వం కంటే కాంగ్రెస్ వారే ఎక్కువ మంది కమ్యూనిస్టులను చంపారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిలో ముస్లింలు కూడా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. సమైక్యత దినం ఎందుకో కేసిఆర్ చెప్పాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఖాసింరజ్వీ స్థాపించిన ఎంఐఎం పార్టీని కొనసాగిస్తున్నారని వారికి కోపం వస్తుందనే కేసిఆర్ తన పంథాను మార్చుకున్నారన్నారు. సమైక్య రాష్ట్రంలో గొంతు చించుకున్న కేసిఆర్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. కేసిఆరు తెలంగాణ ప్రజల కంటే తెలంగాణ ఓట్ల మీదే ప్రేమ ఎక్కువ అన్నారు. తెలంగాణ పోరాటాలు, బలిదానాల వెనుక ఉన్న త్యాగాలను కూడా వక్రీకరిస్తున్నారన్నారు. జమిలీ ఎన్నికలను సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. బలవంతపు జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య, స్ఫూర్తికి విరుద్ధమని సాంబశివరావు తెలిపారు. పాలకులు రాజ ధర్మాన్ని మరచిపోతున్నారని, ప్రశ్నించే వారిని అణచివేస్తున్నారని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తున్నారని ఎఫ్ఎఆర్లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. కవిత కేసును ప్రస్తావిస్తూ అవినీతి విషయంలో విపక్షాలకో నీతి, అధికార పక్షానికి మరొక నీతిని పాటించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పొత్తులకు సంబంధించి సాంబశివరావు మాట్లాడుతూ పొత్తుల కోసం రాము వెంపర్లాడటం లేదని సానుకూలంగా చర్చలు జరిగినప్పుడు తగు రీతిలో స్పందిస్తామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్. రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మకు నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్ )



వైరా మండలం లింగన్న పాలెం గ్రామంలో శనివారం జరిగిన తోటకూర సావిత్రమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సావిత్రమ్మ కుమారులు తోటకూర కృష్ణయ్య, తోటకూర అప్పారావు, తోటకూర భద్రయ్య లను మదన్ లాల్ పరామర్శించారు,నివాళి అర్పించిన వారిలో తోటకూర శివయ్య ,దూదిపల్ల ప్రసాద్, బాణాల రాఘవ, అయలూరి కృష్ణారెడ్డి, కొరకొప్పుల నాగర్జున, మాదినే దుర్గ ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరావు, మెదరమెట్ల రాము, సాధం రామారావు,దోంతేబోయన వెంకటేశ్వర్లు, దోంతేబోయన గోపి, శెట్టిపల్లి శ్రీనివాసరావు, గుజ్జర్లపుడి దేవ రాజు, వల్లెపు రాము ఆదురి ప్రేమ్ కుమార్, నారపోగు కిరణ్, గోరంట్ల చందు తదితరులు ఉన్నారు



## మోడెం కృష్ణారెడ్డికి కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ నివాళి

**తల్లాడ సెప్టెంబర్ 16 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామం మోడెం కృష్ణ రెడ్డి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుమారుడు నర్సిరెడ్డికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, జాయినబోయిన నరసింహ రావు,ఏనుగు సత్యం బాబు,పాకాల పాటి నరసింహ రావు, తాటి శ్రీనివాస్ రావు, కొమ్మూరి వెంకటేశ్వర రావు ఉపసర్పంచ్, చిలం నాగిరెడ్డి, పగడాల నరసింహ రావు,వడ్లమూడి మురళి కృష్ణ, దూళిపళ్ళ వాసు, కొండపనేని మధు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్ పై కరుణ చూపాలి..

## చింతకానిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ

**(చింతకాని/ఖమ్మం-విజయంన్యూస్)**

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీగా గెలిపించుకోవాలని, అందుకు ప్రజల కరుణ ఈసారి కూడా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించి రూ.80లక్షలతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండలం గాంధీ నగర్ లో రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు.నేరడ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వారు ప్రారంభించారు. కోదుమూరు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం



కోదుమూరులో జరిగిన సభలో ఆయన మాట్లాడారు..ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులు ఎప్పుడైనా చూసారా.. ఇన్ని కోట్లు ఏ ప్రభుత్వం ఇచ్చిందో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఇక్కడ బీఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలిచి, ప్రత్యర్ధ పార్టీలకి డిపాజిట్ కూడా రాకుండా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని, ప్రతి సారి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు నమోదు కాగా ఈ సారి అది సీన్ రివర్స్ కబోతాఉందని, ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఆత్మ విశ్వాసంతో పని చేయాలని.. అప్పుడే విజయం మనది అవుతుంది అని స్పష్టం చేశారు. కలిసి కట్టుగా పని చేసి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించుకుని, విజయం సాధించి అనుకున్న లక్ష్యం ను పూర్తి చేసి కేసీఅర్‌కి ఖమ్మం జిల్లాను గిఫ్ట్‌గా ఇవ్వలని కోరారు. మధిర నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ని నియమిస్తున్నట్లు ప్రకటించారు. మన గ్రామాలను మనమే బాగు చేసుకునే అదృష్టం మనకు ముఖ్యమంత్రి కేసీఅర్ కల్పించారని, దాన్ని కొనసాగించాలంటే మనం మన ప్రభుత్వం ను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, పి.అర్.ఈ.ఈ. కె.వి.కె.శ్రీనివాస్, డివిజన్ పంచాయతీ అధికారి పుల్లారావు, ఎం పి.పి. పూర్ణయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

## నేడు 105 చెక్కులకు గానూ రూ .1.05 కోట్లు పంపిణి.. నేటి వరకు 8631 చెక్కులను గాను రూ.81.36 కోట్ల పంపిణి..



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

పేదల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఏదో ఒక సంక్షేమ పథకం ప్రతి గడపకు నేరుగా అందుతుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో కళ్యాణలక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 105 మందికి శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడిబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారం తగ్గిందన్నారు. ఈ పథకం ప్రారంభించిన తొలినాళ్లలో రూ.50 వేలు ఇవ్వగా తరువాత రూ.75వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రెండవ సారి అధికారం లోకి వచ్చాక ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించిన సమయంలో కళ్యాణ లక్ష్మీ పై కేసీఅర్ సూచనలు చేయాలని కోరగా రూ.లక్ష కి పెంచలని తాను సూచించగా పలువురు ఎమ్మెల్యేలు సైతం ఇదే సూచనలు చేయగా ముఖ్యమంత్రి కేసీఅర్ సానుకూలంగా స్పందించి తక్షణమే అమలు చేయడం జరిగిందన్నారు. నేడు ఖమ్మం కార్పొరేషన్-59, రఘునాధపాలెం -46 మొత్తం 105 చెక్కులకు గానూ రూ .1.05 కోట్లు పంపిణి చేయగా.. నేటి వరకు ఖమ్మం నియోజకవర్గంలో 8631 చెక్కులను గాను రూ.81.36 కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కమర్తపు మురళి, సుడా చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ స్వామి, కార్పొరేటర్లు గజ్జెల లక్ష్మీ, దొన్వాన్ సరస్వతి, పాకాలపాటి విజయ, బుర్రి వినయ్ కుమార్, దాదే అమృతమ్మ, ప్రశాంతి లక్ష్మీ, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మాదంశెట్టి హరి ప్రసాద్, బీఆర్ఎస్ టౌన్ అద్యక్షుడు పగడాల నాగరాజు, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రీఫ్, రుద్రగాని ఉపేందర్, యర్రా అప్పారావు, ఆళ్ళ అంజిరెడ్డి, మాటేటి నాగేశ్వర రావు, బోజెడ్ల రాం మోహన్, షకీన తదితరులు ఉన్నారు.

# త్వరలో అందుబాటులోకి రానున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్: పోలీస్ కమిషనర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

విద్యార్ధులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ త్వరలో అందుబాటులోకి రానున్నదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ తెలిపారు.సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పోలీస్ కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్



మాట్లాడుతూ.. మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలకు సంబంధించిన చిత్రాలు, ఆట స్థలంతో పాటు ద్విచక్ర వాహనం ఎలా నడపాలో వివరించేందుకు సిమిలేటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా సౌకర్యాలు ఉండే విధంగా నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారికి రోడ్డు ప్రమాదాల వీడియోలు ప్రదర్శించి అవగాహన పెంపొందించే విధంగా కౌన్సిలింగ్ సెంటర్‌ను, సెమినార్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు అవగాహనతో పాటు మెరుగైన సేవలందించి రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, సీఐ అశోక్, ట్రాఫిక్ ఏఎస్సై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 1254 కార్లతో విజయభేరికి పొంగులేటి శ్రేణులు

## సభ విజయవంతంలో ఖమ్మం సత్తా చాటేందుకు ఉవ్విళ్లూ

**(ఖమ్మం-విజయంన్యూస్):**

విజయభేరి విజయవంతంలో ఖమ్మం సత్తాచాటాలని ఉమ్మడి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పొంగులేటి శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సుమారు 1254 కార్లలో తరలివెళ్లేందుకు భారీ ఏర్పాట్లు చేసుకున్నారు. తొలుత ఉదయం 10గంటల కల్లా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కార్లన్ని ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ కు చేరుకుంటాయి. తదనంతరం ఆ కార్లన్ని ర్యాలీగా బయలుదేరి విజయభేరి సభ జరిగే ప్రాంగణానికి చేరుకుంటాయి. భారీ జెండాలు, ప్లెక్సీలు, కార్లకు స్టిక్కర్లతో ప్రదర్శనగా వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. పాలేరు నుంచి 180, ఖమ్మం నుంచి 240, వైరా నుంచి 115, సత్తుపల్లి నుంచి 150, మధిర నుంచి 105, ఇల్లందు నుంచి 145, కొత్తగూడెం నుంచి 105, అశ్వారావుపేట నుంచి 109, భద్రాచలం నుంచి 30, పినపాక నుంచి 75 కార్లతో విజయభేరికి పొంగులేటి శ్రేణులు తరలనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకం: ఎమ్మెల్యే

**ఏన్కూరు, సెప్టెంబర్ 16(విజయం న్యూస్):**

తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో 38 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. అందరూ సైనికుల పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. తొలుత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, తహసిల్దార్ సిహెచ్.శేషగిరిరావు, ఏఎంసీ చైర్మన్ భూక్య లాలు నాయక్, చందులాల్ నాయక్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల

(మొదటిపేజీ తరువాయి..)

మర్యాదపూర్వకంగా ఆయనకు బుకే ఇచ్చి సన్మానించారు. అనంతరం మల్లికార్జున ఖర్గే సమక్షంలో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ లో చేరారు. తుమ్మలతో పాటు తుమ్మల ముఖ్య అనుచరుడు సాధు రమేశ్ రెడ్డి, తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరైయ్యారు. ఆ తరువాత కొద్ది సేపు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎందుకు పార్టీలో చేరారో వివరించారు.

### 17న క్యాడర్ మొత్తం సభా వేదిక చేరే అవకాశం

తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో ఈనెల 16న సోనియాగాంధీ, రాహులు గాంధీ సమక్షంలో చేరుతుండగా, ఆయన క్యాడర్, నాయకత్వం మొత్తం ఈనెల 17న హైదరాబాద్ లోని తుక్కగూడెలో జరిగే విజయభేరి సభ లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనాయకత్వం, ఎంపీపీ, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యానాయకులు, టీడీపీ పార్టీలోని మరికొంత మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. అందుకు గాను ఈనెల 17న భారీగా సుమారు 1000 వాహనాల్లో హైదరాబాద్ కు తరలివెళ్లే అవకాశం ఉన్నట్లు తుమ్మల అనుచరులు చెబుతున్నారు. ఇప్పటి నుంచే అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరుతుం డటంతో తుమ్మల వర్గీయులు సంబరాలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టపా సులు కాల్చారు. కాగా పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రస్తుతం పాలేరు సీటును అశిస్తున్న ఆశావాహులు, వారి అనుచరుల్లో మాత్రం అసంతృప్తి కనిపిస్తున్న ట్లు తెలుస్తోంది.. తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరితే ఆయన వర్గీయులకే పెద్ద పీట ఉంటుంది. మనకు వెనకబేంచి అవకాశం ఉంటుందేమో, ఇన్నేళ్లు పార్టీని నడిపించిన, కష్టకాలంలో అండగా ఉంటూ వచ్చిన



నాయకుల పరిస్థితి ఏంటని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బీఆర్ఎస్ పార్టీకి తుమ్మల గుడ్ బై

ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తుమ్మలనుకలిసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని కోరారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీపై ఆసక్తి కనపరచిన తుమ్మల నాగేశ్వరావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లి కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని, తద్వారా పార్టీలో సమప్రాధాన్యత కల్పిస్తామని వారు తుమ్మలకు సూచించారు. దీంతో సానుకూలంగా స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు అభిమానులు కార్యకర్తలు అభిప్రాయమే నా అభిప్రాయం అంటూ తేల్చేశారు. అనంతరం కొద్దిరోజుల తర్వాత శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ రాష్ట్ర వివరాల ఇన్చార్జి మాణిక్యరావు ఠాక్రే, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాట్లాడారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించడంతో వెంటనే రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యరావు ఠాక్రే సోనియా గాంధీతో మాట్లాడి పార్టీలో చేరిక సమయాన్ని ఖరార్ చేశారు. కాగా తుమ్మల నాగేశ్వరావు ఇప్పటివరకు పని చేసిన టిఆర్ఎస్ పార్టీకి తన సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను టిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ కు పంపించారు. ఎన్ని రోజులపాటు సహకరించిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు అందరికీ సేమ్ కెసిఆర్ కు ధన్యవాదాలు అంటూ లేఖలో ప్రచురిస్తూనే పార్టీకి రాజీనామా సమర్పిస్తున్నానని ఒక్క లైన్ మాత్రమే రాసి లేఖను పార్టీ అధిష్టానానికి పంపించారు. తను ఎక్కడ కూడా పార్టీపై కానీ నాయకులపై కానీ విమర్శలు చేయకుండా హుందాగా రాజీనామా లేఖను సీఎం కేసీఆర్ పంపటంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నారు. తను మరోసారి తన రాజకీయ చాణిక్యతను చాటుకున్నారని పలువురు రాజకీయ విశ్లేషకులు కొనియాడుతున్నారు.

# విజయ భేరి సభను జయప్రదం చేయండి




### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నేడు హైదరాబాద్ తుక్కగూడ లో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయ భేరి సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ సమావేశం తెలంగాణలో నిర్వహించడం చారిత్రక ఘట్టమని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నేడు పాలకులు ప్రజలపై అనేక భారాలు మోపుతూ ప్రజా పాలనను పక్కన పెట్టి కొందరి క్యాపటిలిస్టులకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ కు అండగా నిలవాలని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా ఉండాలని కోరారు.ప్రజా పరిపాలన ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని విపక్ష కుటమలన్ని కాంగ్రెస్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విజయ భేరి సభకు అన్ని చోట్ల వాహనాలను సిద్ధం చేశామని ఎన్ని ఇబ్బందులు ఎదురు అయినా ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఖచ్చితంగా సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు హైద్రాబాద్ లో జరగనున్న కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ సమావేశం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా సభకు హాజరై కాంగ్రెస్ జన బలం ఎంటో నిరూపించాలని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... ప్రపంచంలో ఉన్న అన్ని పార్టీలో కెల్ల అత్యంత కీలక మైన కమిటీ ఐఎన్సి సీడబ్ల్యుసి అని అన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన సమావేశం మన రాష్ట్రం లో జరగడం గర్వకారణం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హడావిడిలో ఆయా పథకాల ప్రకటనలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కు మాత్రమే అవి అందేలా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క పతకం సజావుగా పూర్తి చేయలేదని ఆరోపిం చారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తధ్యమని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రతి ఒకటి ఖచ్చితంగా నెరవేర్చుతామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు హామీల అమలు చేయడం పెద్ద విషయం కాదని ఒక్కసారి కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్య నిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు జిల్లా ఎస్టీ సెల్ అద్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ సెల్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లాకిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా స్క్ సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్రరావు, నగర మైనారిటీ సెల్ అద్యక్షులు అబ్బాస్ బెగ్, నగర కాంగ్రెస్ నాయకులు మహమూద్ పాల్గొన్నారు.